# దంపతి నానీలు



సబ్బని శారద - లక్ష్మీనారాయణ

**DAMPATHI NANEELU**

**Sabbani Sharada-Laxminarayana**
6-6-302, Sainagar,
KARIMNAGAR - 505 001.
ln_sabbani2003@yahoo.com.
Mobile: 9247270941, 8985251271

**First Edition : November 2015**

**Price : Rs. 50/-**

**Title Design: Harish**

**For Copies :**
**Sri Sabbani Laxminarayana**
**6-6-302, Sainagar,**
**Karimnagar - 505 001.**
**Ph : 08985251271**

*** In all leading Book Shops in A.P. & Telangana ***

**Composed by :**
**Harish**
**KARIMNAGAR.**
**Cell : 9059522519**

**Printed at : SLNS Graphics,**
**Chikkadpalli, Hyderabad.**

# కృతజ్ఞతలు

ఇందులోని కొన్ని నానీలను ప్రచురించిన 'నేటినిజం' దినపత్రిక, 'ఆకాశిక్' పక్షపత్రిక, 'పత్రిక' మాసపత్రిక సంపాదకులకు

కోరగానే ఆత్మీయంగా ఈ 'దంపతి నానీల'కు అమూల్యమైన సందేశం అందించిన డా॥ ఎన్.గోపి గారికి,

నిండు మనసుతో ముందుమాటలు అందించిన డా॥ మచ్చ హరిదాసు గారికి,

మరియు మిత్రులు సంకేపల్లి నాగేంద్రశర్మ గారికి,

ఈ పుస్తకం వేసుకోవడానికి మాకు సహకరించిన మా శరత్–సృజన, వంశీలకు

ఓపిగ్గా డి.టి.పి. వర్క్ చేసిన హరీష్‌కు

ప్రింటింగ్ వర్క్‌కు సహకరించిన మిత్రులకు పేరు పేరునా....

– సబ్బని శారద – లక్ష్మీనారాయణ.

# అభినందన

**- డా॥ మచ్చ హరిదాసు**

సబ్బని లక్ష్మీనారాయణ కవిగా తనను లోకానికి పరిచయం చేసుకొని మూడు దశాబ్దాలు దాటింది. ఆదిలో ఆయనకు కవిగా ప్రమోట్ చేయడానికి చాలా పత్రికలు ముఖం చాటేశాయి. ప్రచారార్భాటాలు లేనివాడు నీతి నిజాయితీలు, ఆత్మాభిమానం కలవాడు కనుక సహజంగానే ఆయన కవితలకు అనాదరణే లభించింది. ఒక దశాబ్ద కాలం పాటు ఈ కృత్యాద్యవస్థ అనుభవించి, కొన్ని కవితలు మాత్రమే పత్రికల్లో అచ్చు కావటం చూసి, తానే స్వయంగా తొలి కవితా సంపుటిని అచ్చు వేయించారు. అదే 1999లో ముద్రింపబడిన "మౌన సముద్రం" అనే వచన కవితా సంపుటి.

ఈ సంపుటిలో తాను ముమ్ముందు రాయబోయే కవితా సంకలనాల పేర్లు లీలామాత్రంగా అచ్చు కావటం యాదృచ్ఛికమే కావచ్చు. ఫలవృక్షం, బతుకు, జీవనది- ఈ కవితా శీర్షికలే తర్వాత వరుసగా చెట్టునీడ, బతుకుపదాలు, నది నా పుట్టుక అనే పుస్తకాలుగా ఆవిర్భవించాయి. 'కాలాన్ని కవ్వం చేసి బతుకును చిలుకు'తానన్న కవి 'బతుకు పదాలు'లో బతుకుతో ఎన్నో పదాలను అతికి, మరెన్నో శబ్దచిత్రాలను దృశ్యమానం చేశాడు. అలాగే 'నది నా జీవన ప్రవాహవల్లి' అని నినదించిన ఆరు సంవత్సరాల తర్వాత 'నది నా పుట్టుక'లో 'నేను నదిని, నిరంతర ప్రవాహశీలిని' అని తనను తాను నిత్యచైతన్యమూర్తిగా ప్రకటించుకొన్నాడు. ఇదే పుస్తకంలోని మొదటి నాలుగు పంక్తులు చూడండి.

"నదిలా ప్రవహించాలి నిండుగా
చెట్టులా బతకాలి పరోపకారిలా
మహా సముద్ర ఘోషతో
బతుకును మోయాలి సహనంగా!" (పే. 1)

క్రీగీతల్లో సూచించిన నాలుగు పదాలు లక్ష్మీనారాయణ రాసిన నాలుగు కవితా సంకలనాలను గుర్తు చేయడం విశేషం !

ఇక సబ్బని లక్ష్మీనారాయణ, ఆయన అర్ధాంగి శారద - ఈ ఇరువురూ

రాసిన ‘దంపతి నానీల’లోకి వెళ్దాం.

‘చెట్టు నీడ’ (2010) కవితా సంపుటిలో కవితలతో పాటు నానోలు, మినీలు, నానీలు కూడ ఐదేసి రాసి నానీల విషయంలో అరంగేట్రం చేశాడు లక్ష్మీనారాయణ. శారదమ్మకైతే ‘తెలంగాణ బతుకమ్మ పాట’ రాసిన, పాడిన అనుభవం ఇదివరకే వుంది. సబ్బని వారు రచించిన దాదాపు 30 పుస్తకాల సాహిత్య కృషి వెనకాల శారద పరోక్ష ప్రోత్సాహం ఎంతగానో వుంది. ఈ ఆలుమగలు కష్టసుఖాల్లో పరస్పరం తోడునీడగా నిలిచారు. కవిత్వాన్ని (నానీలను) కూడ కలిసి మలిచారు. అదే ‘దంపతి నానీలు’ అయింది. ఈ విషయాన్నే శారద ఒక నానీలో చెప్పిన తీరు చూడండి :

“కరీంనగర్‌లో – నానీల పంట
కలిసి పండిస్తుంది – సబ్బని జంట”.
“ఆమె ఒయ్యారాలు – ఒలక బోస్తుంది
కామెంట్ చేసేది – స్త్రీలే”.

అవకాశం దొరికితే ఏ రంగంలోనైనా రాణించగల సత్తా స్త్రీలకు స్వంతం. ఐతే పురుషులే వారిని అన్ని విధాలుగా అవమానించి అణగదొక్కుతున్నారు. దానికి తోడు స్త్రీకి స్త్రీలే శత్రువులుగా మారి వారి అభివృద్ధిని చూసి ఓర్వలేక అపనిందల పాలు చేస్తుంటారు. పనీ పాటా లేని సోమరులైన స్త్రీలు ఉచితానుచితాలు తెలియక సాటివారిని సూటిపోటి మాటలతో వేధిస్తుంటారు. అవి ఒక్కోసారి అమాయక మగువల కొంపలకు ఎసరు పెడతాయన్న ఇంగితజ్ఞానం కూడ వారికుండదు. ఇదే భావాన్ని శారద ఇంకో నానీలో చెప్తున్నది చూడండి :

“పనిలేని స్త్రీలు – ముంగిట్లో ముచ్చట్లు
ఏ కొంపకు – ఎసరు పెడుతున్నారో!”

టివి వల్ల ఎన్నో అనర్థాలు. ఏ పనీ చేసుకోవడానికి వీలుండదు. చేసినా ఏకాగ్రత కుదరదు. పని మీద చూపు నిలువదు. అదే పనిగా చూస్తే కళ్లకు హాని. ఏం తింటున్నామో, ఎంత తింటున్నామో తెలియదు. సీరియళ్ళలో నిత్యం కుట్రలు, కుతంత్రాల ప్రత్యక్ష దర్శనం. అదే రేడియో ఐతే హాయిగా వింటూ, కనులప్పగించి పనులు చేసుకోవచ్చు.

“ఈ టెలివిజన్ – కన్నా

ఆ రేడియో మేలు – వింటూ పని చేసుకోవచ్చు"

శారద పనిమంతురాలు. నిజంగా ఇంటిని తీర్చిదిద్దుకొన్న ఉత్తమ ఇల్లాలు. ఆమె ఇతరుల కోసం చెప్పటం లేదు ఈ నానీని. తాను స్వయంగా ఆచరణలో పెట్టి చెప్తున్నది మరో నానీ :

"ఆయన – దసరా బుల్లోడవుతున్నాడు !

ఏ పిల్లగాలి – సోకిందో ?"

పిల్లగాలి – శబ్ద చమత్కారం మెల్లగా మెరుపులా తాకింది. మలయ మారుతం, పడుచుపిల్ల నుండి వీచిన గాలి – అని రెండర్థాలు. అవి మనశ్శరీరాలకు హాయిని గూర్చేవి కనుక ఆ మనిషి దసరా బుల్లోని వలె గాలిలో తేలిపోతూ, తన్మయత్వం చెందుతున్నాడు.

ఒక సంపన్న కుటుంబంలోంచి వచ్చిన అందమైన యువతి అనుభవించే సౌఖ్యాలను మూలకారకులు పనిపిల్లలే అని 'తోడికోడళ్లు' సినిమాలో 'కారులో షికారుకెళ్లే' పాట ద్వారా ఆచార్య ఆత్రేయ పోల్చి చూపారు. ఆ సందర్భాన్ని, ఆ పాటను స్ఫురింపచేసే శారద నానీ చూడండి :

"పట్టుచీర – పైకి తళతళ

నిజానికది – పట్టుపురుగుల విలవిల"

'చాకిరొకరిది సౌఖ్యమొకరిది, సాగదింక తెలుసుకో' అన్న ఆత్రేయ భావం శ్రీశ్రీ 'దేశచరిత్రలు' గేయంలో కూడ కనిపిస్తుంది.

ఇక లక్ష్మీనారాయణ నానీల గురించి :

"నానీ రాయడం – ఈజీ అనుకున్నాను

కానే కాదు – గోపి దిగి రావాలి"

అసాధ్యమైన పనిని గురించి చెప్పే సందర్భంలో "అదా! వాన్తోటేమైతది, దాన్ని పూర్తి చేయాలంటే వాణ్ని పుట్టించిన జేజమ్మ దిగిరావాలి / వాని తాత దిగి రావాలి" అంటారు. నానీల నాయన, సృష్టికర్త డా॥ గోపి కాబట్టి లక్ష్మీనారాయణ ఆయనను స్మరిస్తూ తనలోకి ఆవాహన చేసుకుంటున్నాడు.

"బతుకు కష్టాలు తెలిసేవా

దరిద్రమూ – ఒక సముద్రమే"

సంసారంలో సారమేముంది? రెక్కాడితే కాని డొక్కాడని దరిద్ర నారాయణులకు సంసారంలో అన్నీ కష్టాలే. అందుకే సంసారాన్ని సాగరంతో పోల్చారు కవులు. సంసార సాగరం, శోక సముద్రం, భార్యా పిల్లలు – వీళ్ళంతా యజమానిని పీక్కు తినే స్వార్థపరులే. సముద్రంలోని ఆటుపోట్లు, జలచరాలు వీటి బారిన పడకుండా తెడ్డు లేని తెప్పపై ప్రయాణించడం కూడ కష్టమే. కష్టాల కడలిని నిరపాయంగా తరించినప్పుడే బతుకుకు భాష్యం చెప్పగలుగుతాము. మరో నానీ ఇలాంటిదే –

“కన్నీటి విలువ – కష్టాల సారం
తెలియని వాడు – కవిత్వం రాయలేడు”.

కవిత్వం రాయలేడు అనే కంటే ‘కవి కాలేడు’ అంటే బాగుండేదేమో!

ఏదో ఒక భావజాలాన్ని, ఇజాన్ని (వాదాన్ని) అంటిపెట్టుకొని కవిత్వం రాసిన, రాస్తున్న వాళ్లున్నారు. ఆ ప్రత్యేక వాదానికే పరిమితమై మిగతా కవులు రాసింది కవిత్వమే కాదనే వాళ్ళు కొందరు. అట్లా అంటరాని కవిత్వం రాసే కంటే మానవత్వం పరిమళించే కవిత్వానికి పీట వేయడం శ్రేయస్కరమని అంటున్నాడు. కన్నీళ్లు ఎక్కడుంటే కవి అక్కడ ప్రత్యక్షం కావాలి. ఆ అనుభూతులను అక్షరీకరించాలి. బతుకును పునాదిగా చేసుకొని రాయాలి. మానవత్వాని కంటె మించిన ‘వాదం’ ఎక్కడుంది?

“వాదం ఏదయితేనేం – మానవత్వానికి
మించిందా ? – బతుకు పునాది కావాలి”.

స్వచ్ఛ భారత్, హరితహారం – ఈ మధ్య దేశమంతటా అదేపనిగా వినిపిస్తున్న నినాదాలు. సబ్బని జంట తమ నానీల ద్వారా దేశం సస్యశ్యామలంగా వుండాలని కోరుకుంటున్నారు.

“నగరం – జనారణ్యం
అన్నీ కాంక్రీటు వనాలే – పచ్చదనం ఏదీ?” (శారద)

“పుడమి తల్లి – చల్లగా ఉండదా ?
ప్రతి యింటా – మనిషికో మొక్క నాటితే !” (లక్ష్మీనారాయణ)

“బతుకు నందనం – మొక్కలు నాటాలె
వృక్షరాజ్యం చెయ్యాలె – మనుగడ కోసం”. (లక్ష్మీనారాయణ)

చివరగా రెండు మాటలు :

లక్ష్మీనారాయణ ఉద్యోగ జీవితం ఏ విధంగా గడిచిందో, నడిచిందో నాకు తెలియదు. కాని నిజ జీవితంలో అనేక కష్టాల కోర్చి, కవితారంగంలో సాటి వారి అనాదరణకు గురై కాలక్రమేణ తన కవిత్వంతో నిలదొక్కుకోవడమే కాక 'శరత్ సాహితీ కళాస్రవంతి' పేర ఒక సాహితీ సంస్థనే నెలకొల్పి తద్వారా సాహితీసేవ చేస్తూ వచ్చాడు. అనేక సభలు, సమావేశాలు నిర్వహించాడు. సత్కవులను గుర్తించి సన్మానాలు చేశాడు. ఎన్ని అవరోధాలెదురైనా నిరాశా నిస్పృహలను దరిచేరనీయలేదు. బతుకు మీది ఆశ, నమ్మకంతో మునుముందుకే సాగిపోయాడు. చివరకు విజయం ఆయనకు మోకరిల్లింది. ఆయన అధిరోహించిన సాహితీరథం విజయపథాననే పయనించింది.

"బతుకులో – ఆశతో పయనించిన
ఆశ నిరాశ కాలేదు – విజయ పథం".

'నది నా పుట్టుక'లో సబ్బని వారు రాసుకొన్న స్వపరిచయం ఈ విధంగా వుంది. 'కవిత్వం నా ఊపిరి, కవిత్వం నా ప్రాణం, బహుశా కవిత్వం లేకుంటే నేను లేను. వ్యక్తిగతం నుండి సామాజికాంశాల దిశగా నేను స్పందించిన సందర్భాలకు ప్రతిరూపమే' నా కవిత్వం అన్న సబ్బని నిజంగా సమాజాన్ని పట్టించుకొన్న కవి. సామాజిక సమస్యలకు స్పందించి వాటిని అక్షరబద్ధం చేసిన అచ్చమైన కవి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తపించి, కలం యోధునిగా దాదాపు 15 రచనలు చేసి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను గుర్తెరిగి స్వరాష్ట్ర భక్తిని చాటుకొన్నాడు.

సబ్బని లక్ష్మీనారాయణ ఉద్యోగ విరమణ సందర్భంగా వారి కుటుంబానికి మేలు జరగాలని కోరుకుంటూ, సబ్బని వారి అముద్రిత రచనలు త్వరలో ముద్రింప బడాలని ఆశిస్తూ....

డా॥ మచ్చ హరిదాసు
విశ్రాంత రీడరు, కరీంనగర్.
సెల్ : 9849517452

# శారద నానీలు

కొన్ని వస్తుంటాయి
వెనక్కెళ్ళి పోతుంటాయి
అలల సముద్రం
జీవితం

మధుర స్మృతులు
మాయని గాయాలు
బతుకును వెలిగిస్తాయి
కొన్ని బాధిస్తాయి.

ఆయన గుడ్డి కళ్ళకు
ఏమీ కనిపించవు !
ఒక్క
ఆడవాళ్ల స్పర్శ తప్ప !

కవులు
కవి సమ్మేళనాలు
శ్రోత కనురెప్పలే
శాలువాలు.

కాలం కర్పూరంలా
కరిగిపోతుంది
కరిగిపోనిది
మనసే.

మంద్రంగా పుడమిపై
మంచు కురిసింది
వాటిముందు ముత్యాలేం
పనికొస్తాయి!

తృప్తిలేని మనిషి
ఆశతో
పరుగెడుతున్నాడు
ఎక్కడికో తెలియదు

ఆమె నవ్వుతుంది
చాట చెరిగినట్లు
చుట్టూ
ఆనంద పరాగం.

కవులంటే
కొందరికి అలుసు కదా !
నవ్వినా నాపచేలే
పండుతాయి.

ఆమె ఒయ్యారాలు
ఒలకబోస్తుంది
కామెంట్ చేసేది
స్త్రీలే !

అబ్బో ! మా సబ్బని !
ఓ బతుకు పదం
ఓ నదీ ప్రవాహం
మౌన సముద్రం !

కొడుకైతేంది ?
కొమ్మైతేంది ?
వంచాలి
సరిగ్గా లేనప్పుడు.

మా ఆయన
ప్రముఖుడే కానీ
ఇంటి కోడి
పప్పుతో సమానం.

పనిలేని స్త్రీలు
ముంగిట్లో ముచ్చట్లు
ఏ కొంపకు ఎసరు
పెడుతున్నారో!

కాలం కరిగిపోతుంది
కొవ్వొత్తిలా
సత్యం మాత్రం
నిత్యంగా మిగుల్తుంది.

చదువు నేర్పమంటే
సైటు కొట్టవట్టె
గురువు కూడా
బరువు కావట్టె.

రాజుల గుట్టకెళ్ళాను
రాజులుంటారని
రాజులు కాదు
రాళ్ళే ఉన్నాయి !

కరీంనగర్‌లో
నానీల పంట
కలిసి పండిస్తుంది
సబ్బని జంట.

బాల్యపు బడి
స్వర్గపు పూదోట
ఏరీ నా చిన్ననాటి
స్నేహితులంతా ?

విడాకులైతే
తల్లో దిక్కూ
తండ్రో దిక్కూ
మరి బిడ్డ ఏ దిక్కు ?

ఈ మధ్య
మాటలే కరవైనయి
పెదవి కదిపితే
అన్నీ నానీలే !

'నీ నవ్వు
సిరిమల్లె పువ్వు'
అన్నది వాణి
ఎంతటి కళాహృదయం !

నాయకులు మారినా
బతుకు మారకపాయె
సిరిసిల్ల
సిన్నబాయె !

'నర్మదా బచావో !'
మేథాపాట్కర్ !
నర్మదను
ఎవరెత్తుకపోతున్నరు ?

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Dampati+Naneelu**

* * *